విశాలాంధ్ర

ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 04 మే 2024 8 పేజీలు

ఇండియా కూటమితో ప్రజలకు మేలు

సీపీఐ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు



విశాలాంధ్ర-ఏలూరు: ప్రజల తలరాత మారాలంటే ఇండియా కూటమి గెలుపుతోనే సాధ్యమవుతుందని ఇండియా కూటమి సీపీఐ ఏలూరు నియోజకవర్గ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక కొమడవోలు, బావిశెట్టి వారి పేటతో పాటు పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం ఇంటిం టికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సంద ర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితులకు నష్టపరిహారం, మెరైన మౌలిక వసతులతో పునరావాస కాలనీల ఏర్పాటుతో పాటు ప్రజా సమస్యలను ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పరిష్కరి స్తుందని తెలి పారు. నగరంలో త్రాగునీరు సాగునీరు ఏర్పాటుకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మా ణానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. బూర్జువా పార్టీలు డబ్బు సంచులతో ఎన్నికలలో దిగుతారని, అవినీతి అక్రమాలకు, చిరు నామాగా నిలిచిన వారు పోటీలలో ఉన్నారని వారందరికీ ఎన్నికలలో ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు అనే ఆయుధం ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కావూరి లావణ్య కు హస్తం గుర్తుపై, సిపిఐ నుండి బండి వెంకటేశ్వర రావుకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు గెలిపిం చాలని కోరారు. సిపిఎం అభ్యర్థి పళ్లెం కిషోర్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు హరించి వేయబడుతున్నా యని విమర్శించారు. నియోజకవర్గంలో అపరిష్కృతంగా ▶మిగతా 2లో..

ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం తరపున తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటు న్నట్టు జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం న్యూ ఢిల్లీ కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 26

జిల్లాల ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి,ఎస్పి లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్, ఎస్పి, ఆరుగురు ఎన్నికల పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు కే. బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు అనుగుణంగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. 1577 పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అదనపు పోలీసు బలగాలను కేటాయించాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. కొవ్వూరు, నిడదవోలు , గోపాలపురం అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కాంత్ సరోఫ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి మైక్రో అబ్జర్వర్స్ నియమించామన్నారు. రాజమండ్రి పార్లమెంటు నియోజక వర్గ వ్యయ పరిశీలకుల జై అరవింద్ మాట్లాడుతూ, పోటీలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలు, ఖర్చులకు చెందిన వివరాలు పై అవగాహన కల్పించినట్టు తెలిపారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా పీవో, ఏపీవో లకీ తొలి విడతగా శిక్షణ కార్యక్రమం నిర్వహించా మన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా నియోజక వర్గాలకు ఈ వి ఎమ్ లు పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్ పోస్టులను ఇతర అనుబంధ శాఖల తో కలిసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ నియోజక వర్గ వ్యయ పరిశీలకులు నితిన్ కురాయన్ , రోహిత్ నగర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

యువత ఓటు వేయాలి

తాటిపాక మధు పిలుపు

విశాలాంధ్ర - రాజమండ్రి : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో యువకులందరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోవడానికి పాలకులు అవలంబిస్తున్న విధానాలే కారణమని అన్నారు . ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులను నట్టేట ముంచారని మధు విమర్శించారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో యువత కొట్టుకుపోకుండా భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో దేశభక్తి భావాలను అలవర్చుకోవాలని మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి

కొండలరావు ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కే శ్రీనివాస్ నాయకులు భద్ర రావు సంజయ్ బలరాం సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

విశాలాంధ్ర-భీమవరం: హింసాత్మక సంఘటనలు, రీపోల్‌కు తావులేని విధంగా పారదర్శక నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని భారత ఎన్నికల కమిషన్, న్యూ ఢిల్లీ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ కోరారు. భారత ఎన్నికల కమిషన్, న్యూఢిల్లీ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ 4 వ దశలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులు, పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు ఎక్స్పెండిచర్, ఎన్నికల కమిషన్ నుండి జిల్లాలకు కేటాయించబడిన ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిం చారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్ నిర్మల్ రాజ్, పోలీస్ అబ్జర్వర్ శైలేష్ కుమార్ సిన్హా, నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు పీయూష్ శుక్లా, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మోహల్ అగర్వాల్, విక్రమాదిత్య మీనా, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ▶మిగతా 2లో..

ప్రజల రక్షణ కోసమే ఇండియాతో పొత్తు

విశాలాంధ్ర - కాకినాడ : దేశ ప్రజల రక్షణ కోసమే ఇండియా పేరుతో వివిధ రాజకీయ పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ఈ పొత్తు భారతదేశ రాజ్యాంగ రక్షణ కోసమే అని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ నేతలు చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో అన్ని స్వతంత్ర వ్యవస్థల విధానాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడలోని ఓ హోటల్లో ఇండియా కూటమిని గెలిపించాలని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ పార్టీలతో కూడిన ఇండియా కూటమి నేతలు కోరారు. శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ పార్టీలకు చెందిన నేతలు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ సభ్యుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్షాలను కక్ష సాధించే రీతిలో కేంద్రంలోని బీజేపీ పాలన సాగిస్తోందన్నారు. రైతులకు, మహిళలకు తీరని ద్రోహం చేస్తుందన్నారు. కాకినాడ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎంఎం పల్లంరాజు మాట్లాడుతూ దేశ రక్షణకు ఇండియా కూటమిలోని పార్టీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేశారని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్ట్ చేసేందుకు మతతత్వ బీజేపీ ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. ఇండియా కూటమికి చెందిన అభ్యర్థులను వారంతా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దువ్వ శేషబాబ్జి, ఎం రాజశేఖర్, సిపిఐ నాయకులు కే బోడకొండ, ఆప్ నాయకులు నరాల శివ, కృష్ణమోహన్, వరదరాజులు, కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి రాంబాబు, పైడా రామ్ కుమార్, మట్టా ప్రసాద్, డీ గాంధీ రాజు, కాకినాడ సిటీ కాంగ్రెస్ అభ్యర్థి చెక్కా నూకరాజు, కాకినాడ రూరల్ అభ్యర్థిని పిల్లి సత్యలక్ష్మి, లలిత, తాళ్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు నూజివీడులో చంద్రబాబు ప్రజాగళం

విశాలాంధ్ర -నూజివీడు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం నాడు నూజివీడు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ చంద్ర బాబు నిర్వహిస్తున్న ప్రజాగళం సభ నూజివీడులో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు నూజివీడులో రోడ్ షో అనంతరం చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో సభ నిర్వహించనున్నారు. ఈ సభ ద్వారా అసెంబ్లీ అభ్యర్థిగా కొలుసు పార్థసారథిని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా పుట్ట మహేష్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపునివ్వనున్నారు.

హోం ఓటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఏలూరులో శుక్రవారం హోం ఓటింగ్ ప్రారంభమైంది. తొలిరోజు కార్యక్రమాన్ని ఏలూరు రిటర్నింగ్ అధికారి యం. ముక్కంటి ప్రారంభించి ఆయా ప్రాంతాల్లో హోం ఓటింగ్ తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాల పైబడిన వారు 70 మంది ఓటర్లు, దివ్యాంగులు 31 మంది మొత్తం 101 మంది ఓటర్లు హోం ఓటింగ్కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి హోం ఓటింగ్ సదుపాయం కల్పించేందుకు 4 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఉదయం గం.9 నుండి సంబంధిత గృహాలను సందర్శించి ఫారం-12డి లో దరఖాస్తు చేసుకున్నవారికి హోం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు. ఈ కార్యక్రమం మే 4వ తేదీ శనివారం కూడా నిర్వహించబడుతుందన్నారు. ప్రతి టిం లో పివో, ఏపివో, మైక్రోఅబ్జర్వర్, ఆర్మ్డ్ పోలీస్ గార్డ్, వీడియోగ్రాఫర్ ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత సెక్టార్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారన్నారు.

కూటమి పాలనతో అభివృద్ధి, సంక్షేమం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : రాష్ట్రంలో సంక్షేమం పేరుతో జగన్ ప్రభుత్వం అడుగడుగునా సామాన్య ప్రజల నుండి దోపిడీకి పాల్పడిందని కూటమి పాలనలో ఇటు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభి వృద్ధి రెండు సమానంగా ముందుకు తీసుకెళ్తామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.

శుక్రవారం మండలం లోని వెంకట్రావు పాలెం అప్పారావుపేట గొల్లగూడెం మోదుగ గుంట గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మతోపాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండుటెండలో కూడా అభ్యర్థులకు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇస్తానన్న సంక్షేమంతో పాటు రెట్టింపు ఫలాలు ప్రజలకు అందించడమే కూటమి లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ పాలన కొనసాగడం ఖాయమని కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యతను తనదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, టిడిపి, బిజెవి, జనసేన నాయకుడు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

హోం ఓటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-దెందులూరు : ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా దెందులూరులో శుక్రవారం ప్రారంభించిన హోం ఓటింగ్ లో 87 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. శుక్రవారం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిర్వహించిన హోం ఓటింగ్ తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణి మాట్లాడుతూ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 95 మంది ఓటర్లు హోం ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారన్నారని, వీరిలో తొలిరోజే 87 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి సంబంధిత గృహాలను సందర్శించి ఫారం-12డి లో దరఖాస్తు చేసుకున్నవారికి హోం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు.ఈ కార్యక్రమం మే 4వ తేదీ శనివారం కూడా కొనసాగుతుందన్నారు. ప్రతి టిం లో పివో, ఏపివో, మైక్రోఅబ్జర్వర్, ఆర్మ్డ్ పోలీస్ గార్డ్, వీడియోగ్రాఫర్ను నియమించామన్నారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత సెక్టార్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారన్నారు.

సారథి గెలుపుతోనే నూజివీడు సమగ్రాభివృద్ధి

విశాలాంధ్ర - చాట్రాయి : అసెంబ్లీ ఎన్నికలలో కొలుసు పార్థసారథిని గెలిపించడం ద్వారా నూజివీడు నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఉన్న సామాజిక సమీకరణాల నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన మూడవసారి కూడా బలహీన వర్గాలకు సీటు కేటాయించడమే కాకుండా పరిపాలనలో సుదీర్ఘ అనుభవం కలిగిన మాజీ మంత్రి కొలుసు పార్థసారథికి కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న వైసిపి అభ్యర్థి శాసనసభ్యుడు వరుసగా గెలిచినప్పటికీ నియోజకవర్గంలో చెప్పుకోదగిన పని ఒక్కటి కూడా జరగలేదన్నారు. నియోజకవర్గానికి జీవనాడి లాంటి చింతలపూడి ఎత్తిపోతల పథకం పైన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనులు మొత్తం ఎందుకు ఆపింది.....? దానిపైన వైసిపి వైఖరి ఏవిధంగా వుందో ప్రజలు ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం వుందన్నారు.

జగన్‌కు ఓటేస్తే రాష్ట్రం నాశనం

తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ

విశాలాంధ్ర-ఏలూరు: ఏపీలో మరల జగన్ అధికారం లోకి వస్తే అంతా నాశనం తప్ప అభివృద్ధి ఉండదని టిడిపి ఎస్. సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విమర్శించారు. శుక్రవారం స్థానిక మూడవ డివిజన్లో ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం ఇంటింటికి వెళ్లి పార్లమెంటు, అసెంబ్లీ ఓటు రెండు సైకిళ్ళకు వేయాలని విజ్ఞప్తి ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ జగన్ అమరావతి రాజధానిని విశాఖకు మార్చుతాడని, మన భూములపైనే హక్కులు కోల్పోయే చట్టం తెచ్చాడని, అలాంటి వాడిని ఓటు అనే ఆయుధంతో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేవలం ఓట్ల కోసం బటన్ నొక్కుడే తప్ప అభివృద్ధి చేద్దాం అని జగన్కు లేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రజా రాజధాని అమరావతి తో పాటు పేదలకు ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ కు, బడేటి చంటి కి సైకిల్

గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జనసేన మూడవ డివిజన్ ఇంచార్జ్ కె . ప్రమీల, టిడిపి అధ్యక్షులు చనపతి వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ జాలా సుమతి బాలాజీ, సిరి శెట్టి సత్యనారాయణ ప్రసాద్, షేక్ రిజ్వానా సుల్తానా బేగం, జాలా అనురాధ, త్రిమూర్తులు, సరిపల్లి పెద్దిరాజు, బోన్ రవి లోకేష్, వీరబత్తిన వనిత, రూపేష్, మర్రి ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ

(1వ పేజీ తరువాయి)

హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కీలకం అని, వారికి ఈవిఎం వాడకంపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ జాగ్రత్తగా స్ట్రాంగ్ రూంలో భద్ర పరచాలని, వీడియోగ్రఫీ ఉండాలని, ఎన్నికల సామాగ్రి పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్, పోల్ అయ్యాక రిసెప్షన్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ అబ్జర్వర్ శైలేష్ కుమార్ సిన్హా వివరిస్తూ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు అయ్యాయని స్వయంగా పరిశీలించా నని తెలుపుతూ ఎస్ఎస్టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తదితర ఏర్పాట్లు నిబంధనల మేరకు ఉన్నాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా మాట్లాడుతూ అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాటు ఉన్నాయని ఎప్పటికప్పుడు సీజర్ అంశాలు, ఎన్నికల వ్యయ పరిశీలన జిల్లాలో పక్కాగా ఉన్నాయని, జిల్లా యంత్రాంగం అన్ని సంసిద్ధంగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ వివరిస్తూ రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తదుపరి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు బిఎల్వోల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ సెన్సిటివ్ అసెంబ్లీ నియోజక వర్గాలను గుర్తించడం జరిగింది, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించామని తెలిపారు.

ప్రజలకు మేలు

(1వ పేజీ తరువాయి)

పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రజావాణిని వినిపించే వారిని మాత్రమే గెలిపించి చట్టసభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, కడుపు కన్నయ్య, పోటేలు పెంటయ్య, ఎ. అప్పలరాజు, గేదెల నాగేశ్వరరావు, మావూరి విజయ, ఎస్ బాలు, సిపిఎం నాయకులు పి.కిషోర్, ఎం. సాక్, కాంగ్రెస్ నాయకులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - గణపవరం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూటమి అభ్యర్థి ధర్మరాజు గణపవరం గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ ప్రజల అమూల్యమైన ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ, గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా, బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్నా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన - టీడీపీ - బీజేపీ శ్రేణులు,మండల నాయకులు ఇందుకూరి రామకృష్ణంరాజు కూసం పూడి సురేంద్ర రాజు తోట శ్రీను కాపారం చిన్న గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గానికి సంబంధించి నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో చేపట్టారు. ఉంగుటూరు నియోజకవ ర్గంలో 214 పోలింగు కేంద్రాలున్నాయి. ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్), వీవీ పాట్ (ఓటర్ వెరిఫిబుల్ పేపర్ ఆడిట్ ట్రెయల్), బీయూ (బ్యాలెట్ యూనిట్) ల్లో

పోటీల్లో ఉండే అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను పొందుపరచే (ఈవీఎం కమిషనింగ్) ప్రక్రియను పగడ్బందీగా చేపట్టామని రిటర్నింగు అధికారి, ఏలూరు ఆర్డీవో ఖాజావలి పేర్కొన్నారు. వివిధ హోదాల్లో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు రైతన్నలంతా తరలిరండి

విశాలాంధ్ర - చాట్రాయి : చంద్రబాబు సభను జయప్రదం చేయడానికి రైతన్నలంతా తరలిరావాలని తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

శుక్రవారం సాయంత్రం చాట్రాయి మండలం సూరంపాలెం గ్రామంలో తన నివాసంలో ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ. శనివారం సాయంత్రం నియోజకవర్గ కేంద్రమైన నూజివీడు కు నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని నూజివీడు నియోజకవర్గం రైతులు పరిసర ప్రాంత రైతులు ,రైతు కుటుంబాల వారు చంద్రబాబు సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయరంగం సర్వనాశనమైందని ఈ ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారా అన్నదాతల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతాయని మిత్ర పక్షాలతో కలిసి చంద్రబాబు నాయుడు చేస్తున్న ఎన్నికల పోరాటంలో ప్రతి రైతు కుటుంబం చంద్రబాబుకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. మెట్ట ప్రాంతమైన నూజివీడు నియోజకవర్గాన్ని సమగ్రమైన అభివృద్ధి సాధించడానికి పరిపాలనలో అనుభవజ్ఞుడైన కొలుసు పార్థసారథిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

డిఎన్ఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర -ముదినేపల్లి: ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని వైసీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు , ప్రార్ధనలు నిర్వహించారు. ఎమ్మెల్యే డిఎన్ఆర్ ఇంటి వద్ద తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు.

విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన ముమ్మరంగా ఉండగా అనారోగ్యానికి గురయ్యారు. డిఎన్ఆర్ త్వరగా కోలుకోవాలని సింగరాయపాలెంలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు , ప్రేమస్వరూపి ప్రార్ధన మందిరంలో పాస్టర్ బండి డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్ధనలను చేశారు. వైసిపి నాయకులు బోయిన రామరాజు, చింతగుంట నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవిలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-లింగపాలెం: భోగోలులో అగ్ని ప్రమాదం సంభవించి 20ఎకరాలలో పామాయిల్ తుక్కు దగ్ధమైంది. స్థానికులు, చింతలపూడి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అడవి సమీపం లోకి వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

జామాయిల్ ప్లాంటేషన్లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలుే ంగాయని స్థానికులు తెలిపారు. పెద్ద ప్రమాదం జరగకుండా సకాలంలో మంటలను ఆర్పి వేశారు.దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఎన్నికల చెక్ పోస్టుల తనిఖీ

విశాలాంధ్ర-దెందులూరు: ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండి అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు టి. జోర్డన్ బూటియా తెలిపారు. దెందులూరు మండలం కలపర్రు ,కొవ్వలి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టువద్ద స్టాటిక్ సర్వేలెన్స్ తనిఖీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా నగదు, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టి అన్నిరకాల వాహనాలను తనిఖీచేయాలన్నారు. అనుమానం వున్నా ముందస్తు సమాచారం వున్నా తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం అందించా లన్నారు.

ఈ సందర్భంగా చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రిజిష్టర్లను తనిఖీచేసి సిబ్బందికి తగు సూచనలు అందించారు. వీరి వెంట ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయ వ్యయ పరిశీలకులు పిఎస్ విఎస్ శివనాగరాజు తదితరులు ఉన్నారు. తొలుత దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల వ్యయ నమోదు సిబ్బందితో సమీక్షించి సంబంధిత రిజిస్ట్రార్లు పరిశీలించారు.

అభ్యర్థుల తీరుపై పార్టీల్లో గుసగుసలు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి నియోజకవర్గంలో అభ్యర్థుల వ్యవహార తీరును వారివారి పార్టీల నాయకులు, కార్యకర్తలే కాకుండా ఓటర్లు సైతం నిశితంగా పరిశీలిస్తు న్నారు. గెలుపు తమదేనన్న ధీమాతో ఉన్న అభ్యర్థుల తీరుపై వారి పార్టీలకు చెందినవారి నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఒక పార్టీకి చెందిన అభ్యర్థి ప్రక్కనే ప్రచారంలో ఉన్న ప్రధాన నాయకులు వారి పార్టీలోని కొందరిని కలుపుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. మరో పార్టీకి చెందిన అభ్యర్థి వ్యవహార తీరుపై ఈ పార్టీలోని కొందరు నాయ కులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులవల్ల వచ్చే వ్యతిరేకత ఆపార్టీలపైపడే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈపరిస్థితులను చక్కదిద్దు కోకపోతే గెలుపు ధీమాతో ఉన్న అభ్యర్థులకు ప్రతికూలంగా మారే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా పరిస్థితుల్లో మార్పు లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని వారి వారి పార్టీలకు చెందినవారు అంటున్నారు. పార్టీలలో ప్రచారం చేసేందుకు ఉత్సాహం చూపుతున్న వారిని దూరంగా ఉంచుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒక పార్టీలో ఉన్న కొందరు నాయ కులు ఇతర పార్టీల వారితో రహస్య ఒప్పం దాలు కుదుర్చుకున్నారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ఈ సారి జరిగే ఎన్నికల్లో కుయుక్తులు ఎక్కువగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

18 మంది హోం ఓటింగు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలంలో పోలింగ్ కేంద్రానికి రాలేని ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ఎన్నికల కమిషన్ ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించగా శుక్రవారం మండలంలో 18 మంది హౌమ్ ఓటు ను వినియోగించు కున్నారని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె. స్లీవ జోజి తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో సారథి ముందంజ

విశాలాంధ్ర- నూజివీడు : నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కొలుసు పార్థసారథి ప్రచారంలో దూసుకు పోతున్నారు. పార్థసారథి నియో జకవర్గ గ్రామాల్లో తన ఎన్నికల ప్రచారం సాగిస్తుండగా మరోపక్క ఆయనకు మద్దతుగా ఆయన సతీమణి లక్ష్మీ కమల, కుమారుడు నితిన్ కృష్ణ

తెలుగుదేశం అభ్యర్థి పార్థసారథిని గెలిపించాలంటూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్థసారథి ఓ పక్క ప్రచారం నిర్వహిస్తూనే పార్టీలోని అసంతృప్తులను బుజ్జగిస్తూ వారు పార్టీ విజయం కోసం పని చేయడంలో భాగస్వాములు అయ్యేలా చేయడంలో కృతకృత్యులవుతున్నారు. ప్రత్యర్థి పార్టీ వైసీపీకి చెందిన పలువురు నేతలను, తెలుగుదేశం సీటు ఆశించి భంగపడ్డ ముద్రబోయిన వెంకటేశ్వరరావు వెంట నడిచిన నేతలను తిరిగి పార్టీలో చేర్చు కోవడంలో పార్థసారథి తన వంతు ప్రయత్నాలు చేస్తూ సఫలీకృతులవు తున్నారు.

ప్రశాంతంగా హోం ఓటింగ్

విశాలాంధ్ర- ఉంగుటూరు : దేశంలోనే తొలిసారిగా ఇంటి వద్దే ఓటింగు అవకాశాన్ని కల్పించిన క్రమంలో ఉంగుటూరు నియోజకవర్గంలో 223 మంది తమ ఓటు హక్కు వినియో గించేకునేందుకు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఈక్రమంలో శుక్రవారం పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి, సూక్ష్మ పరిశీలకుడు,

వీడియోగ్రాఫర్, ఆర్మ్డ్ కానిస్టేబుల్ సమక్షంలో పగడ్బందీ ఓటింగు ప్రక్రియ నిర్వహించారు. అనారోగ్యంతో మంచంపై ఉన్నవారు, 85 సం. దాటిన వృద్ధులను ముందుగానే గుర్తించారు. ప్రత్యేక పోలింగ్ కంపార్ట్మెంట్లో ఓటును వేయించి సీల్డు కవర్లో అధికారుల సమక్షంలోనే సీల్డ్ డ్రమ్ములో వేశారు. ఎక్కడా విమర్శలకు తావులేకుండా వీడియో చిత్రీకరించా మని రిటర్నింగ్ అధికారి, ఏలూరు ఆర్డీవో ఖాజావలి వెల్లడించారు. హోమ్ ఓటింగు ఉంగుటూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగింది.

ఎస్ఆర్‌కెఆర్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్స్ అండ్

టూల్స్ అనే అంశంపై వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.మురళీ కృష్ణంరాజు అన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో 10వ తరగతి , ఇంటర్ పాస్ అయిన విద్యార్థులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోను, ప్రైవేటుగాను ఉద్యోగాలు చేస్తున్న వారికి కూడా ఎమ్మెస్ ఆఫీస్ లో వర్డ్ ,ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొదలగు వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 9676355492 నెంబర్కు కాల్ చేసి తమ పేరును రిజిస్టర్ చేయించుకోవాలని ఆయన కోరారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుండి 11 గంటల వరకు రెండు గంటల పాటు శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాబు రోడ్ షో విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూజివీడు నియోజకవర్గంలో శనివారం నిర్వహించే రోడ్ షో విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటే శ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం నూజివీడు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న జగన్నాసుర పాలనను అంతమొందించే దిశగా సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నీ గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూజివీడు నియో జకవర్గంతో పాటు, పరిసర ప్రాంత నియోజకవర్గాల ప్రజలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

Format C-1

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **ALAGA RAVI KUMAR**
Name of political party: **INDIPENDENT**
Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS 2024**
*Name of Constituency: 64 - **DENDULURU ASSEMBLY CONSTITUENCY**
I **ALAGA RAVI KUMAR**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No and date	Status of Case(s)	Section(s) of acts concerned and brief description offence(s)
1	**3-II Additional Junior Civil Judge – cum – II Additional Judicial Magistrate of Fist Class, Eluru**	**CC/ 971/2022**	**Under TRAIL For 12/05/2024**	**U/s 186, 353, 506 R/W 34 IPC**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of Orders	Description of Offence(s) & Punishment imposed	Maximum Punishment imposed
NOT APPLICABLE			

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

(ALAGA RAVI KUMAR)

టీడీపీ మేనిఫెస్టో సంక్షేమ చరిత్రలో మైలురాయి : చింతమనేని ప్రభాకర్

విశాలాంధ్ర-పెదపాడు: టిడిపి మేనిఫెస్టో సంక్షేమ చరిత్రలో ఒక మైలురాయని ఎన్డీఏ కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలో పునుకొల్లు, తోట గూడెం, వసంతవాడ, గోగుంట, రాజుపేట, పాత పెదపాడు, సహా పలు గ్రామాలలో ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడు గడుగునా అపూర్వ స్వాగతం పలికారు.ప్రజా నాయకుడి విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా ప్రజలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ బాబు సూపర్6 అనేది పేదల సంక్షేమ చరిత్రలో ఒక గొప్ప మైలు రాయి అన్నారు. టిడిపి,జనసేన, బిజెపి, ఉమ్మడి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమకు కేటాయించబడిన 2 ఓట్లు, ఒకటి ఎంపి, ఒకటి ఎమ్మెల్యే , రెండూ కూడా సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

10న కాలువలు బంద్

విశాలాంధ్ర -భీమవరం: ఈ నెల 10వ తేదీ నుంచి గోదావరి పంట కాలువలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు గోదావరి డెల్టా సిస్టం ఛీఫ్ ఇంజనీర్ ఆర్.సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ఈస్ట్రన్, సెంట్రల్, పశ్చిమ డెల్టాల్లో వ్యవసాయ పనులు ముగింపునకు వచ్చాయని, త్రాగు నీటి చెరువులు నింపుకోవడం పూర్తి కావచ్చిందని, ఇంకా నింపుకోనివారు మంచినీటి, పశువుల చెరువులను నింపుకోవాలని, ఆక్వా తదితర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

పైపులైను కలపండి మహాప్రభో!

విశాలాంధ్ర - కలిదిండి: సొంత ఖర్చులతో మంచినీటి పైపులైను వేసుకున్నా సంబంధిత అధికా రులు కనికరిం చడం లేదని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్న వైనం. కలిదిండి మండలం మట్టగుంట గ్రామ పంచాయతీ

పరిధిలో సుందర్రావుపేట గ్రామస్తులు గత 50 ఏళ్లగా నివాసం ఉంటున్నారు. 30 ఏళ్ల క్రితం మంచినీటి పైపులైను ఏర్పాటు చేసి ఉన్నారని, 10 ఏళ్ల నుంచి మంచినీటి పైపు ద్వారా మంచినీళ్లు రావడం లేదన్నారు. పైపులైను మరమ్మతుల కోసం గ్రామపంచాయితీ తీర్మానం చేసిన నిధుల కొరతతో పైపులైన్ మరమ్మతులు చేయలేదన్నారు. గ్రామస్తులు సహకారంతో సుమారు రూ. 60 వేలు తో పైపులను నిర్మాణం చేసి ఉన్నామని దానికి మంచినీటి పైప్ లైన్ కనెక్షన్ కలపవలసినదిగా పంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి లను కోరినట్లు పేర్కొన్నారు. వారు స్పందించలేదని వాపోయారు. తమ గోడును మీరైనా తీర్చాలని ఎంపీడీవో కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ కె. రాజకుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.

బాలుడి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: పదహారేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన నూజివీడు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఆర్‌ఆర్ పేటలో 16 సంవత్సరాల బాలుడు ఒక బిల్డింగ్ పైనుంచి కింద పడి ఉండటంతో స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని భావించిన మృతుడి బెడ్ రూమ్ లో రక్తపు మరకలు ఉండటంతో పలు అనుమానాలకు తావిస్తుంది. మృతుడు పట్టణంలోని అమరావతి ఫర్నిచర్స్ యజమాని కోపూరి రామరెడ్డి కుమారుడు సాయి యశ్వంత్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ ఎంవీఎస్ఎన్ మూర్తి తెలిపారు.

అతుల్ కుమార్ అంజన్‌కు నివాళులు

విశాలాంధ్ర-తణుకు: అఖిల భారత రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, సీపీఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతికి సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని

వ్యక్తం చేసింది. పార్టీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ మృతి రైతాంగ ఉద్యమానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో వుంటూ ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులుగా విద్యార్థి సమస్యలపై దేశ వ్యాప్తంగా పోరాటాలు సాగించారన్నారు. అణగారిన వర్గాలు, రైతాంగ సమస్యల పరిష్కారానికి జీవితాంతం అంకితభావంతో పనిచేసిన కమ్యూనిస్టు ఉద్యమనేత అతుల్ కుమార్ అంజన్ అన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఆయనతో పాటు ఉండ్రాజవరం మండలం దమ్మెన్ను గ్రామంలో అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొనడం జరిగిందని భీమారావు గుర్తు చేసుకున్నారు.అదే రోజు సూర్యారావు పాలెం గ్రామంలో మృతి చెందిన సీపీఐ గ్రామ శాఖ నాయకురాలు అరిగెల మంగమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారన్నారు.అతుల్ కుమార్ అంజన్ తో కలిసిన ఆక్షణాలను భీమారావు గుర్తు చేసుకుని బాధను,ఆవేదనను వ్యక్తం చేశారు.అతుల్ కుమార్ అంజన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా పేర్కొంటూ నివాళులర్పించారు.

నూజివీడు సిపిఐ పట్టణ సమితి, రైతు సంఘం సంతాపం : సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిలభారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతికి నూజివీడు సిపిఐ పట్టణ సమితి, నూజివీడు రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ

కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సిపిఐ నాయకులు మాదుపల్లి నాగేంద్ర రావు, అక్కినేని వర ప్రకాశరావు, చలసాని వీర భద్రరావు, ఒగ్గు ముఖర్జీ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట మండల సమితి సంతాపం : అతుల్ కుమార్ అంజన్ దేశంలో అన్నదాతలైన రైతుల హక్కుల సాధన కోసం అంకితభావంతో సేవలందించారని సీపీఐ కామవరపుకోట మండల సమితి పేర్కొంది. ఆయన మృతికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జి. సత్యనారాయణ, శ్రీనివాసరావు, మేనుగుల దుర్గారావు, టి రాములమ్మ, ఏమండ్ర స్వామి దాసు, భూ పోరాట సమితి నాయకులు గదుల సత్యనారాయణ, శెట్టి నాగబాలజీ, నల్లమోతుల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కరేటి నరసింహులు, బొడ్డు సిద్ధు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

కుక్కునూరు మండల సమితి సంతాపం : ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ మృతి చెందటం పట్ల సిపిఐ కుక్కునూరు మండల కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ తనకు అతుల్ కుమార్ అంజన్ తో వ్యక్తిగత పరిచయం కూడా ఉండేదని, 2010 సంవత్సరంలో మహారాష్ట్రలో ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహాసభలు లకు ఖమ్మం జిల్లా నుండి ప్రతినిధులలో తాను హాజరయ్యానని తెలిపారు. ఆ సందర్భంలో ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు రాజకీయాలు పై తనతో వివరాలు సేకరించే వారని, అన్నారు. అమరావతి రైతులు పాదయాత్రలో, విజయవాడలో సిపిఐ జాతీయ మహాసభ లు జరిగిన సంధర్భంగా ఆయన ను కలిసినప్పుడు అప్యాయంగా పలకరించారని వివరించారు. ఆయన మృతి పేద ప్రజలకు, రైతాంగానికి, కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని, అన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్,కొన్నె లక్ష్మయ్య,వరకా శ్యామల, కూరాకుల బాబురావు,సోడె రాంబాబు, పల్లెల బిక్షం,మడిపల్లి రమణయ్య, రవ్వా అర్జున్,సోడె నాగేష్, వరసా పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వర్గానికి తీరనిలోటు : అతుల్‌కుమార్ అంజన్ మృతి రైతాంగానికి, పార్టీకి తీరని లోటని సీపీఐ భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. అతుల్ కుమార్ అంజన్ మృతికి ఆయన సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన అమరావతి రైతుల పాదయాత్రలో ఆయన ఎంతో చురుగ్గా పాల్గొని రైతుల తరపున సంఘీభావం ప్రకటించారన్నారని గుర్తు చేశారు.

టీడీపీతోనే చింతలపూడి ఎత్తిపోతల సాధన

విశాలాంధ్ర -నూజివీడు : చింతలపూడి ఎత్తిపోతల పథకం సాధించుకోవాలంటే తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కొలుసు పార్థసారథి నియోజకవర్గ ప్రజలను కోరారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెట్టప్రాంత రైతులకు సాగునీటి అందించే లక్ష్యంతో గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షపూరిత విధానాలతో నిలుపుదల చేసిందని పేర్కొన్నారు. నూజివీడు ఆటోనగర్ నుండి పరిశ్రమ తరలిపోతే ఆటోనగర్ అభివృద్ధి చేయాల్సిన వైసీపీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు.



శనివారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నూజివీడులో ప్రజాగళం సభను నిర్వహించన్నారని ఈ సభను తెలుగుదేశం మిత్రపక్షాలు కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌తో తొమ్మిది గ్యారెంటీ పథకాలు

విశాలాంధ్ర -భీమవరం: కాంగ్రెస్ ప్రకటించిన తొమ్మిది గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ శ్రేణులతో పట్టణంలోని చినపేట, రెస్ట్ హౌస్ రోడ్డు, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి అభివృద్ధి అంతా కాంగ్రెస్ దేనని ఆయన గుర్తు చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నవరత్నాలను అందిస్తే వాటిని నేటి పాలకులు అమ్మేస్తున్నారని, గరీబీ హఠావ్ తో పేదరికాన్ని కాంగ్రెస్ నిర్మూలించిందని సీతారామ్ గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ఇచ్చిన ఘనత కాంగ్రెసుదని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, రాష్ట్ర కార్యదర్శి దుండి రవివర్మ, భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు మణికంఠ ముత్యం విజయకుమార్, పొకెర్ల బాబ్జి, కురెళ్ళ సాయి వెంకటరామరాజు, సిపిఎం నాయకులు బురిడి వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు, డి.నాగు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బిజెపి అండ్ కో ఇంటికే

విశాలాంధ్ర -భీమవరం: బిజెపి అండ్ కో ఇంటికి వెళ్లే సమయం వచ్చిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్ తో కలిసి ఆయన పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ ఎన్డీఏ పదేళ్ల పాలనలో దేశం వందేళ్లు వెనక్కి వెళ్లిందని, రాష్ట్రంలో జగన్ అరాచక పాలన సాగుతుందని విమర్శించారు. మోడితో పొత్తులు పెట్టుకున్న పార్టీలను, రహస్యంగా అంటకాగుతున్న పార్టీని ఓడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నర్సాపురం పార్లమెంటుకు, భీమవరం అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని చెల్లబోయిన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం గ్రామ శివారు అంకాల గూడెం గ్రామం మొదలుకొని కన్నాపురం గ్రామం వరకు ఆర్ అండ్ బి

రహదారి పై ఏర్పడిన గోతులకు మరమ్మతులు చేపడుతున్నట్లు రహదారులు భవనాలు శాఖ డీఈ హరికృష్ణ తెలిపారు. 50 లక్షల రూపాయలతో ఈ మరమ్మతులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కన్నాపురం గ్రామంలో, అంకాల గూడెం గ్రామంలో 250 మీటర్ల పొడవునా సిసి రహదారి నిర్మిస్తున్నట్లు డీఈ పేర్కొన్నారు.

విశాలాంధ్ర

దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - అనపర్తి: గ్రామాల్లో సుపరిపాలన అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే సత్తి స్వగ్రామం పొలమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించగా అడుగడుగునా అభిమానులు, మహిళలు హారతి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈనెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, మాజీ జడ్పీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బత్తులకు బ్రహ్మరథం

విశాలాంధ్ర - రాజానగరం : ఎన్డిఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి బత్తుల బలరామ కృష్ణ చేపట్టిన ప్రచారరథానికి ఆయా గ్రామాల మహిళలు, గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు. మండలంలోని నందరాడ, నరేంద్రపురం, కలవచర్ల, సీతారామపురం, తూర్పు గానుగూడెం, రామస్వామిపేట, పల్లకడియం గ్రామాల్లో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రచార రథం రోడ్డు షో కార్యక్రమంలో కూటమి నేతలతో రోడ్లు కిక్కిరిసి పోయాయి. మధ్యాహ్నం నుండి ముక్కినాడ పాకలు, ముక్కినాడ, మల్లంపూడి, తోకాడ ,కానవరం, ఫరిజెల్లిపేట, చక్రద్వారబంధం, సూర్యారావు పేట, రాజానగరం గ్రామాల మీదుగా రోడ్డు షో నిర్వహించారు.దీనిలో భాగంగా కూటమి నేతలు విడుదల చేసిన మేనిఫెస్టో మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నూనె వెంకన్న, గళ్ళ రంగా, అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో జనసైనికుల ఉమ్మడి ప్రచారం

విశాలాంధ్ర - తొండంగి : తొండంగి మండలం గోపాల పట్నం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం గుడ్ మార్నింగ్ జనసేన నాయకుడు మధు వీరేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బెండపూడి నాయుడు ఉమ్మడి జిల్లా జనసేన ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణ వేణి, ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరీ పలివెల లోవరాజు, జనసేన యువ నాయకులు గోడే గంగాధర్, యడ్ల వరహాలు బాబు, యడ్ల బంగారు బుజ్జి యడ్ల నరసింహమూర్తి, యడ్ల ప్రకాష్, సంగం శ్రీను, ఇందగపల్లి చంటి, గంపల సతీష్, సలగాల రాజకుమార్, మురళి, హరీష్, మరువాడ పంతులు, బోనం చినబాబు, మందపల్లి రాంబాబు, కందవల్లి గణేష్, చిన్నారావు, రాంప్రసాద్, పొన్నగంటి బద్రి, రాము తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యూహ - ప్రతి వ్యూహాలతో రసకందాయంలో "అనపర్తి" రాజకీయం

విశాలాంధ్ర - అనపర్తి : ఇద్దరు హేమా హేమీల మధ్య జరిగే ఆటైనా, పోటీ అయినా చూసేవారికి కనువిందుతో పాటు ఉత్కంఠ కలిగిస్తుంది.ఇప్పుడు అనపర్తిలో వైసిపి, బిజెపి అభ్యర్థులైన ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మధ్య జరిగే పోటీ కూడా ప్రజల్లో అంతే ఆసక్తి, ఉత్కంఠ లేపుతుంది. ఇద్దరు అభ్యర్థులు తమ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతూ అడుగులు ముందుకు వేస్తున్నారు. ఎమ్మెల్యే సత్తి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి(గతంలో టిడిపి, ఇప్పుడు బిజెపి) మధ్య మూడో సారి పోటీ జరగడం గతంలో చెరోసారి గెలవడంతో ఈ సారి ఎవరు గెలుస్తారో అనే సస్పెన్స్ అభ్యర్థులతో పాటు ప్రజల్లోనూ ఉండనడంలో ఎటువంటి సందేహము లేదు. నేనే గెలుస్తాను అని అభ్యర్థులు ఇద్దరు పైకి ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ లోలోన గుబులు పుట్టిస్తుందనేది వాస్తవం. కేవలం తొమ్మిది రోజులు మాత్రమే ఎన్నికలకు గడువు ఉండగా అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల రణరంగంలోకి దిగి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార హోరుతో ప్రత్యర్థులు ఇద్దరు ఎత్తుకు పై ఎత్తులు వేస్తుండటంతో అనపర్తి రాజకీయం రసకందాయంగా మారింది. భగ్గుమని మండే సూర్య ప్రతాపాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి, తనయుడు గౌతమ్ యారాలజీ ఆస్పత్రి అధినేత డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తరపున సతీమణి మహాలక్ష్మి, తనయుడు మనోజ్ రెడ్డి, కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అంచెలంచెలుగా ప్రచారం నిర్వహిస్తూ ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు తహతహ లాడుతున్నారు. అభ్యర్థులు మాత్రం తమ రాజకీయ ప్రత్యర్థులను ఏదో విధంగా ఓడించాలనే పట్టుదలతో రాజకీయ వ్యూహాలకు పదును పెడుతుండటంతో అభ్యర్థుల మధ్య పోటీ రక్తి కట్టిస్తుంది.. అయితే గత 42 ఏళ్ళుగా టీడీపీలోనే కొనసాగుతున్న నల్లమిల్లి కుటుంబం ఈసారి తప్పని పరిస్థితుల్లో బిజెపి తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేయడం ఒక రకంగా లాభం చేకూర్చే విషయమై నప్పటికీ మరో వైపు గుర్తు మైనస్సే కాక ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పార్టీకి దూరమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఇదిలా ఉండగా కూటమితో కూటమి అభ్యర్థి కొన్ని వర్గాల ఓట్లు నష్టపోవచ్చనే ప్రచారం జరుగుతుండగా ఇది వైసీపీకి అదనంగా ఓట్ల లాభం చేకూరేలా ఉందని ఆ పార్టీ నేతలు గంపెడ ఆశలు పెట్టుకున్నారు. వైసిపి, టిడిపి ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో సీన్ టూ సీన్ రక్తి కట్టిస్తోంది. ఎమ్మెల్యే సత్తి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి 2014-2019 ఎన్నికల్లో చెరోసారి గెలవగా ఈసారి విజయం ఎవరిని వరిస్తుందో అంటూ ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఆమెది పోరాటతత్వం .. అదే ఆమె రాజకీయ ఎదుగులకు నిదర్శనం

విశాలాంధ్ర - కొవ్వూరు : ఆమె నరనరాన కాంగ్రెస్ రక్తం ప్రవహిస్తోంది. ఈ విషయమే ఆమె రాజకీయ జీవితానికి నాంది పలికింది. రాష్ట్ర విభజన వరకు కాంగ్రెస్ జెండాను మోస్తూ అనేక పదవులు అనుభవించిన సీనియర్ నాయకులు పక్కకు తప్పుకున్నారు. మరికొంతమంది తమ ఉనికిని చాటు కోవడానికి పదవులు పొందడానికి అప్పుడే ఏర్పడిన వైకాపాలోకి జంప్ చేసిన వారు చాలామంది ఉన్నారు. ఈ సమయంలో కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జెండాను పట్టుకునే వారే కరువయ్యారు. వాటిని ఏమీ లెక్క చేయకుండా తాను నమ్మిన పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ గత దశాబ్ద కాలంగా పార్టీకి సేవ చేస్తూ అంచెలంచెలుగా ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎదగడం ఆమె కార్య దీక్షతకు నిదర్శనం చెప్పవచ్చు. ఇంతకీ ఎవరు ఆమె అనుకుంటున్నారా ఆమె జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అయిన అరిగెల అరుణ్ కుమారి. ఆమె రాజకీయ ప్రస్థానం గమనిస్తే మొదటిగా గ్రామ సర్పంచ్‌గా ఇండిపెండెంటుగా పోటీ చేసి విజయం సాధించారు. అనంతర కాలంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామాభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికై ప్రజలకు పరోక్షంగా సేవలందించారు. ఈ సందర్భంగా ఆమె విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ డిగ్రీ చేత పట్టుకుని ఇంటికి పరిమితమైన తనను తన భర్త వేణు ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి ఎదిగానని చెప్పుకొచ్చారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె కొవ్వూరు అభ్యర్థిగా పోటీలలో నిలిచి ప్రత్యర్థులకు గట్టి పోటీలు ఇచ్చారు. ఆమె ప్రతిభను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ ఎన్నికలలో కూడా ఆమెకు బీఫార్మ్ ఇచ్చారు. పిసిసి మాజీ అధ్యక్షులు ప్రస్తుత రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, ఇప్పుడు ఉన్న పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ప్రోత్సాహం తనను మరింత ఉత్సాహంగా నడిపిస్తుందని చెప్పుకొచ్చారు.

కుట్రలు కుతంత్రాలతో ప్రజలను మోసం చేయలేరు

విశాలాంధ్ర - సీతానగరం: కుట్రలు కుతంత్రాలతో ప్రజలను మోసం చేయలేరని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా అన్నారు. రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో శుక్రవారం పశ్చిమ గానుగూడెం, కోరుకొండ, కాపవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు వైసిపి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టి గజమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. గతంతో పోలిస్తే కోరుకొండ మండలంలో అన్ని గ్రామాలను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాగులో పడి ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర - సామర్లకోట : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సమీపన వాగులో పడి సామర్లకోట చెందిన వర్దనపు రాజ్ కుమార్, మాసా అవినాష్ గురువారం మృతి చెందారు. కాగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శుక్రవారం సాయంత్రం సామర్లకోటలోని బ్రౌన్ పేట, గణేష్ కాలనీలోని మృతుల ఇంటికి ప్రత్యేక అంబులెన్స్‌లో రాజ్ కుమార్, అవినాష్ మృత దేహాలను తీసుకు రావడం జరిగింది. రోజు తమ కళ్ళ ఎదుట తిరిగే యువకులు మృతి చెందడంతో సామర్లకోట బ్రౌన్ పేట, గణేష్ కాలనీ ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నంటాయి.

కంపు కొడుతున్న డ్రైనేజీలు

విశాలాంధ్ర-నల్లజర్ల : నవీపేట గ్రామంలో గడిచిన టిడిపి హయాంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నాసిరకంగా ఉండటం వలన, అవి చిన్నచిన్న తూములు వేయడం వలన గ్రామంలో ఉన్న నీరు సరైన రీతిలో ప్రవహించడం లేదు. ఆ డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోయి భయంకరమైన కంపు కొడుతున్నాయి. పంచాయతీ సిబ్బంది సరైన రీతిలో వాటిని పట్టించుకోవడం లేదు. తూతూ మంత్రంగా మ్యాన్ హోల్‌లో మాత్రమే అక్కడ కొంచెం మట్టి, చెత్తతీసి ఉన్నది విడిచి పెట్టేస్తున్నారు, కొన్ని అలానే నిండిపోయి మురిగిపోయి డ్రైనేజీలు ఉన్నాయి పంచాయతీ వారిని అడిగితే ఇష్టానుసారమైన సమాధానం చెబుతున్నారు ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ఉపయోగం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. డ్రైనేజీల్లో చెత్త చదరం వేయడం వల్ల ఎక్కడికి అక్కడే పేరుకుపోయి దుర్వాసన కొడుతున్నాయి పంచాయతీ వారు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు, గ్రామం మొత్తం డ్రైనేజీలు ఈ విధంగా ఉండటం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు, వీటి వలన విష జ్వరాలు వాంతులు విరేచనాలు అవుతున్నాయి. ప్రజలు భయంకరమైన రోగాల బారిన పడుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చరమగీతం పాడేందుకు ఓటర్లు సిద్ధం

విశాలాంధ్ర - అనపర్తి : అవినీతి,అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని కూటమికి చెందిన బిజెపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థినైన నన్ను, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధరేశ్వరిని కమలం గుర్తు పై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పడాల వెంకటరామారెడ్డి, బిజెపి, టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర - జగ్గంపేట : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని వైసిపి అభ్యర్థి తోట నరసింహం తరపున ప్రచారం నిర్వహిస్తున్న కోడలు శ్రీనిధి, కుమార్తె ప్రసూన తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో శుక్రవారం రెండో రోజు కోడలు, కుమార్తె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొలుతగా వైసిపి సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ స్వగృహం నుండి కోనేటి వీధికి చేరుకుని అక్కడ నుండి ప్రచారాన్ని ప్రారంభించి అంబేద్కర్ నగర్ వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ప్రచారం నిర్వహిస్తున్న మాకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఒమ్మి రఘురామ్, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజ్ కరుటూరి రాజు, కొండ్రోతు పైడియ్య, ఎస్ఏ గఫూర్, నీలపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - గండేపల్లి : రాష్ట్రం లోని పేద, మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యులు తోట నరసింహం అన్నారు. ముందుగా తోట నరసింహం. గండేపల్లి మండలం బిట్రా గిరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. తోట నరసింహం కు గ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంతో గత 20 సంవత్సరాలుగా తనకు అనుబంధం ఉందని, గతంలో తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా మల్లేపల్లి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మళ్లీ తాను అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా మల్లేపల్లి నుండి బయలుదేరి ఉప్పలపాడు, సుబ్బయ్యమ్మ పేట, బొర్రంపాలెం, తాళ్లూరు, రాగం పేట, నీలాద్రి రావుపేట గ్రామాల్లో పర్యటించారు. వైసిపి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, వైసిపి నాయకులు రామకుర్తి రామచంద్రమూర్తి, మద్దిపట్ల రామకృష్ణ, బొబ్బరి శివకుమార్, వెలిది వెంకటేశ్వరరావు, గొర్రెల శివ, వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జోరుగా కూటమి ప్రచారం

విశాలాంధ్ర - సీతానగరం: జన నీరాజనాలతో జోరుగా బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి ప్రచారం చేస్తున్నారు. మండలంలోని ముగ్గళ్ల గ్రామం లో శుక్రవారం కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అయినా బత్తుల బలరామకృష్ణ, ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురంధేశ్వరి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ పాద యాత్ర చేశారు. పాద యాత్రలో ప్రజల నుండి విశేష స్పందనతో అడుగడుగునా హారతులతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.దీనిలో భాగంగా ప్రజలకు కూటమి తరపున ప్రవేశ పెట్టబోయే పథకాలను గురించి ప్రజలకు వివరించారు. జనసేన యువజన నాయకుడు తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన ముఖ్య నేతలు కాజా బుల్లబ్బాయి, కాజా వెంకటేశ్వరరావు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలు భాజపా, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

తలారి, గూడూరి రోడ్ షో

విశాలాంధ్ర- తాళ్ళపూడి : పేద వాడి సంక్షేమ కోసం జగనన్న అమలు చేస్తున్న పథకాలన్నీ కొనసాగాలంటే, మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని స్థానిక వైకాపా నాయకులు తోట రామకృష్ణ కోరారు. కొవ్వూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావు లు రోడ్ షో నిర్వహించారు. పెద్దేవం గ్రామంలో తోట రామకృష్ణ ఇంటివద్ద అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో గల అన్ని ప్రాంతాల్లోనూ మోటార్ సైకిల్ ర్యాలీతో కలిసి ప్రచార రథం పై ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైకాపా అభిమానులు కార్యకర్తలు, వెంట రాగా, విజయో త్సవ ర్యాలీలా పెద్దేవం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బట్టు సుబ్బారావు, కవల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రామంలో మరో వర్గం కల్లూరి సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు గ్రామదేవత గార్లమ్మ తల్లి ఆలయం వద్ద ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల కు స్వాగతం పలికి గార్లమ్మ తల్లికి పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. కల్లూరితో పాటు నరాలశెట్టి వెంకట్రావు, ఎంపీపీ పోసిరాజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు సిర్రా గంగరావు, తీగిరిపల్లి ప్రసాద్, సాయన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో రోడ్ షో అనంతరం రావూరుపాడు తరలి వెళ్లారు.

అమెరికాలో తెలుగు కుటుంబం దాతృత్వం

పిల్లల హాస్పటల్‌కి రూ.417 కోట్లు విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : అమెరికాలో స్థిర పడిన తెలుగు కుటుంబం గొప్ప మనసు చాటుకుంది. అమెరికాలో పిల్లల ఆస్పత్రి అభివృద్ధికి రూ.417 కోట్లు విరాళం ఇచ్చింది. డాక్టర్ పగిడిపాటి దేవయ్య-రుద్రమ్మ కుటుంబం తమ 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ విరాళాలు అందజేశారు. స్థానికంగా ఉన్న సెయింట్ జోసఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫౌండేషన్‌కు రూ. 417 కోట్లు (50మిలియన్ డాలర్లు) విరాళంగా అందజేశారు. డాక్టర్ పగిడిపాటి కుటుంబ సభ్యులు సిద్ధార్థ, అమీ, రాహుల్, నేహ, సృజని, అర్జున్, ఇషాన్, ఆరియా, అరెన్‌లు కూడా ఈ విరాళానికి తమవంతుగా సహకరించారు. ఈ విరాళం టంపాలో ఆరోగ్య సంరక్షణకు ఇప్పటి వరకు ఇచ్చిన అతిపెద్ద విరాళాల్లో ఒకటిగా చరిత్రలో నిలిచింది. పగిడిపాటి దేవయ్య వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు. 1970లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆ తర్వాత అమెరికాలో పీజీ ఫెలోషిప్ పూర్తిచేసిన దేవయ్య భారతదేశం గర్వించదగ్గ వైద్యుడిగా ఎదిగారు. 35 సంవత్సరాలు అమెరికాలో ఉన్నప్పటికీ అమెరికా పౌరసత్వం తీసుకోలేదు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మదర్ థెరిసా హెల్పింగ్ హాండ్స్ అనే సంస్థను స్థాపించి ఎంతో మంది పేద వాళ్లకు దేవయ్య అండగా నిలిచారు.

తల్లి పాలు శ్రేష్టం

విశాలాంధ్ర - జగ్గంపేట : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు ఎంతో శ్రేష్టమని జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ సూచించారు. మండలంలోని రాజపూడి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల వద్ద శుక్రవారం గ్రాడ్యుయేట్ డే, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ మొదటి శుక్రవారం కావడంతో గర్భవతులకు, బాలింతలకు అనుబంధ పోషకాహార పంపిణీ చేసి, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. తీసుకోవలసిన ఆహారం గురించి, పుట్టగానే ముర్రుపాలు ఇవ్వడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో జరిగే విద్యాబోధన వలన పిల్లలలో సృజనాత్మకతను పెంచుతూ పిల్లలు అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలను తెలియజేసారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండే వరకు వివాహాలు చేయకూడదన్నారు. అలా చెస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధిస్తారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సూపర్వైజర్ అమ్మాజీ, పంచాయితీ సెక్రటరీ నరసింహమూర్తి, ఐసిపియస్ డిసిపియు కౌన్సిలర్ దుర్గా రాణి, మహిళా పోలీసులు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, తల్లులు, కిశోర బాలికలు పిల్లలు పాల్గొన్నారు.

బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సీతానగరం: బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. మండలంలో కాటవరం గ్రామం వద్ద సీతానగరం, రాజమహేంద్రవరం ప్రధాన రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున కాటవరం గ్రామానికి చెందిన కాట్రగడ్డ చిరంజీవి (55) వాకింగ్ చేస్తుండగా ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనితో స్థానిక ఎస్ఐ రామకృష్ణ హుటా హూటినా సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి అర్‌టిసి బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో మండల ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి చిరంజీవి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేటి నుంచి పెద్దాపురం సెగ్మెంట్లో హోం ఓటింగ్

విశాలాంధ్ర - పెద్దాపురం : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల నాల్గవ తేదీ నుంచి హోం ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జేఎస్ రామారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నూతనం ఏర్పాటు చేసిన హోం ఓటింగ్, పోలింగ్ విధుల్లోపాల్గొనే సిబ్బంది, పీఓ, ఏపీఓ, ఓపీఓ ఇతర సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో గుర్తించిన 155 మంది ఓటర్లకు తమ ఇంటి వద్ద ఉండి ఓటు వేసే విధంగా నాలుగు టీముల ద్వారా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 4,5 తేదీల్లో ఆ ప్రక్రియ పూర్తి చేసేవిధంగా అన్ని చర్యలు చేపట్టామన్నారు.

ముప్పిడి సతీమణి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- తాళ్ళపూడి: సార్వత్రిక ఎన్నికలు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ప్రచారాలను సాగిస్తున్నారు. ప్రక్కిలంక పంచాయతీ పరిధి లోని పైడిమెట్ట గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు సతీమణి ఎన్నికల ప్రచారాన్ని సాగించారు. తాళ్ళపూడి మండల మాజీ ఎంపీపీ కొప్పాక కోటినీస్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, అభిమానులు వెంటరాగా గ్రామం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు.

గిడ్డికి సంఘీభావం తెలిపిన యాళ్ల దొరబాబు

విశాలాంధ్ర - అమలాపురం : పి గన్నవరం ఎన్డీఏ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, అల్లవరం మండల అధ్యక్షుడు సుంకర సాయి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, అంబాజీపేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పేరాబత్తుల సుబ్బారావు, వకాల గురువు సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు, ఎంపీటీసీ పెరబత్తుల దొరబాబు, వాకల గురువు, నందంపూడి, తొండవరం గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్నారు.

వాగులో పడి ఇద్దరు యువకుల మృతి

విశాలాంధ్ర - సామర్లకోట : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సమీపన వాగులో పడి సామర్లకోట చెందిన వర్ధనపు రాజ్ కుమార్, మాసా అవినాష్ గురువారం మృతి చెందారు. కాగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శుక్రవారం సాయంత్రం సామర్లకోటలోని బ్రౌన్ పేట, గణేష్ కాలనీలోని మృతుల ఇంటికి ప్రత్యేక అంబులెన్స్‌లో రాజ్‌కుమార్, అవినాష్ మృత దేహాలను తీసుకు రావడం జరిగింది. రోజు తమ కళ్ళ ఎదుట తిరిగే యువకులు మృతి చెందడంతో సామర్లకోట బ్రౌన్ పేట, గణేష్ కాలనీ ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నంటాయి.

దోపిడీదారుల నుండి కాకినాడను కాపాడుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడను దోపిడీదారుల నుండి కాపాడుకోవాలని దీనికి తమ మద్దతు ఉంటుందని అందువల్ల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని కోరుతున్నట్లు దళిత, కాపు, కార్మిక, మత్స్యకార సంఘాలకు చెందిన పలువురు నేతలు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలోని ఓ ప్రైవేటు హోటల్లో జనసేన పార్టీకి చెందిన వివిధ విభాగాలకు చెందిన నాయకులు విడివిడిగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఈ సమావేశ ఉద్దేశాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాకినాడ పార్లమెంటు పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టిసత్యనారాయణ మాట్లాడారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నేతలు మెగాస్టార్ చిరంజీవి, జనసేనాని పవన్ కుటుంబ సభ్యులపై ఎన్నో రకాలుగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. లారీ అసోసియేషన్ జిల్లా మాజీ

నాయకుడు దుగ్గన బాబ్జి మాట్లాడుతూ తాము 2019లో ద్వారంపూడి విజయానిని కోరుతూ 72 సంఘాలతో సమావేశం నిర్వహించామని, అతని తీరు వల్ల కాకినాడలో సంఘాలను విడదీసి ట్రాన్స్‌పోర్ట్ రంగానికి తీవ్ర నష్టం కలిగించారన్నారు. జనసేన నాయకులు దాసరి కిరణ్ మాట్లాడుతూ కాకినాడ జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తన ప్రచారంలో దూసుకుపోతున్నారని అతనిపై కావాలనే దుష్ప్రచారం చేసేందుకు ద్వారంపూడి, సునీల్ ప్రయత్నం చేసినా వాటిని ఓటర్లు పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కార్మిక నేత టీవి రామారావు మాట్లాడుతూ కాకినాడ పోర్టులో ఎన్నో అక్రమాలు చేస్తున్నారని టన్నుకు రెండు రూపాయలు చొప్పున వసూలు చేస్తూ ఈ అక్రమ సొమ్ము ద్వారంపూడి ఖాతాలో చేరుతుందన్నారు. బీజేపీ నాయకుడు కొక్కిలిగడ్డ గంగరాజు మాట్లాడుతూ కాకినాడ పోర్టులో అక్రమ వసూలు ద్వారంపూడి చేస్తున్నడని అడిగితే తమపై కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ రంగారావు మాట్లాడుతూ జనసేనను అందరూ ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో పలు సంఘాలకు చెందిన జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బలుసుతిప్పలో ఎమ్మెల్యే సతీష్‌కు బ్రహ్మరథం

విశాలాంధ్ర - కాట్రేనికోన : సముద్రతీర గ్రామం బలుసుతిప్పలో శుక్రవారం మమ్మిడివరం వైఎస్ఆర్సిపి అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు స్థానిక మత్స్యకారులు బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన సతీష్‌కు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన సతీష్‌ను పూలపై నడిపించి స్థానిక మత్స్యకారులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ బలుసుతిప్పలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ, స్థానిక సర్పంచ్ మల్లాడి ఆదినారాయణ, నాయకులు నల్ల నరసింహమూర్తి, ఏడిద సుబ్బారావు, చిట్టి రాజు, సంసాని నాగేశ్వరరావు, ఇసుక పట్ల శ్రీనుబాబు, నాతి సత్యనారాయణ, గంటి వెంకట సుధాకర్, నాతి అలివేణి తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడపై మండిపాటు

విశాలాంధ్ర - పిఠాపురం : కాపు జాతి కొంపలార్పి, కాపు జాతిని భ్రష్టు పట్టించిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం. అటువంటి వ్యక్తి ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అని రాధరంగ మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు మచిలీపట్నానికి చెందిన ధర్మారావు తీవ్రస్థాయిలో ముద్రగడపై మండిపడ్డారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎన్నికల ప్రచారం హీటెక్కుతోంది. జనసేన పార్టీ అధ్యక్షుడు, జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ గెలుపు కోసం వివిధ జిల్లాల నుండి రాష్ట్రాల నుండి పిఠాపురం తరలివచ్చి ప్రచారం నిర్వహిస్తున్నారు. రాధరంగ మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు మచిలీపట్నానికి చెందిన ధర్మారావు పిఠాపురంలో జనసేన తరపున ప్రచారం నిర్వహించారు. ధర్మారావు మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి చెత్త ముఖ్యమంత్రిగా పేరుగాంచాడని విమర్శించారు. పవన్‌కళ్యాణ్ గెలుపు కోసం గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తమవంతుగా ప్రచారం చేస్తూ ప్రజలు కోరుతున్నామన్నారు.

జగన్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా శ్రేణులు సీఎం జగన్‌ను మరోసారి గెలిపించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ ఎలక్షన్ కోఆర్డినేటర్ గెరా హనోక్ అన్నారు. శుక్రవారం అభ్యర్థి తలారి వెంక ట్రావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని, ఇవి కొనసాగాలంటే మరల జగన్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ గెల్లా రాజేష్, గౌరవాధ్యక్షులు అస్కనూజ్, ట్రెజరర్ బుజ్జి బాబు, సెక్రెటరీ ఇబ్రాయిల్, ఉమెన్స్ వింగ్ పద్మ, వైస్ ప్రెసిడెంట్ గుణ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కన్నబాబు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కరప : కరప మండలం కూరాడ గ్రామంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు ప్రజల్లో ఆదరణ పొందినాయని, సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కన్నబాబు ప్రజలను విజ్ఞప్తి చేశారు. పథకాలన్నీ కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని, చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపేనని కన్నబాబు తెలిపారు. పార్టీ అధ్యక్షులు చింత ఈశ్వరరావు, రావుల ప్రసాద్, డైరెక్టర్ సాదే విజయలక్ష్మి రాఘవులు, చిన్నం వెంకటేశ్వర రావు, ఎంపీటీసీ బాలాజీ, వార్డ్ మెంబర్లు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **NALLI RAJESH**

Name of political party: **INDEPENDENT**

Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS 2024**

*Name of Constituency: **57 - PALAKOLLU ASSEMBLY CONSTITUENCY & 9 NARASAPURAM LOK SABHA CONSTITUENCY**

I NALLI RAJESH,

a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and Brief Description of offence(s)
1.	Palakol Judicial First Class Magistrate Court	F.I.R.No.10/ 2017 Palakol Rural P.S. C.C.No. 180/ 2018	Pending	341, 506, 153(A), 149, Section7(1) Criminal Amendment Act
2	Palakol Judicial First Class Magistrate Court	F.I.R.No.111/ 2018 Palakol Town P.S. C.C.No. 13/ 2020	Pending	143, 448, 353, And r/w 341PC
3	Attili Police Station	F.I.R.No.105/ 2017	Pending	Under Section 143, 332, and 149 IPC

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of Orders	Description of Offence(s) & Punishment imposed	Maximum Punishment imposed
		NOT APPLICABLE	

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, & MPs mention the election concerned in place of name of constituency.

(NALLI RAJESH)

అతుల్ కుమార్ మరణం రైతాంగానికి తీరని లోటు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

విశాలాంధ్ర - ఏలూరు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజాన్ మృతి దేశ రైతాంగానికి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం అనారోగ్యంతో మరణించిన సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజాన్ సంతాప సభ ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందు సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగింది. దేగా. ప్రభాకర్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అతుల్ కుమార్ అంజాన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. అనంతరం దేగా ప్రభాకర్ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజాన్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు భావజాలం పట్ల ఆకర్షితులై విద్యార్థి సమస్యల పరిష్కారం కొరకు జరిగిన ఉద్యమాలలో కీలకంగా పాల్గొన్నారని కొనియాడారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ, జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతున్నారని, దేశ వ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ఆలిండియా కిసాన్ సభ కార్యదర్శిగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు రద్దు కొరకు జరిగిన పోరాటాలలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సిపిఐ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజాన్ మరణం దేశ వ్యాప్తంగా రైతాంగ ఉద్యమానికి, రైతాంగ అనుబంధ సంఘాల ఉద్యమాలకు తీరని నష్టమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ,కొల్లూరి సుధారాణి, సమితి సభ్యులు గేదెల నాగేశ్వరరావు,కడుపు కన్నయ్య, పోటెలు పెంటయ్య, గొర్లి స్వాతి, శాయన అభిలాష్,ఉప్పులూరి లక్ష్మి, పూజ్య లక్ష్మీ అరుణ, రవీంద్రనాథ్ ఠాగూర్, కార్తీ, రాజనాల రామ్మోహన్‌రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భవనిర్మాణ కార్మికులకు అండగా ఉంటా

విశాలాంధ్ర - తణుకు : పెద్దల సూచనల మేరకు భవన నిర్మాణ కార్మిక సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, రానున్న రోజుల్లో తణుకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సభ్యులందరూ వారి సహాయ సహకారాలు అందించాలని తణుకు భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన అధ్యక్షులు కొక్కిరిమెట్టి సత్తిబాబు కోరారు. శుక్రవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ కార్యదర్శి ఇంటి వీరన్న అధ్యక్షతన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటి వీరన్న మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని కాకుండా వేరే పథకాలకు తరలిస్తున్నారని విమర్శించారు ముఖ్య అతిథులుగా ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల క్లెయిమ్స్ చెల్లించకుండా కార్మికులను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి 38 రకాల పనులకు చెందిన భవన నిర్మాణ కార్మికులు 50 లక్షల మంది పైచిలుకు కార్మికులు ఉపాధి పొందుతున్నారన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : గౌరవ అధ్యక్షులు కొమ్మన విష్ణు, అధ్యక్షులు కొక్కిరిమెట్టి సత్తిబాబు, ఉపాధ్యక్షులు మొటేపల్లి దుర్గారావు, కార్యదర్శి ఇంటి వీరన్న, సహాయ కార్యదర్శి గంటా నాని, కోశాధికారి సుంకర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీడ్ల సుబ్రహ్మణ్యం, గౌరవ సలహా దారులుగా గండి రామకృష్ణ, కొమ్మన శ్రీను ఎన్నికయ్యారు.



దేశ సమగ్రతకు, రాజ్యాంగ రక్షణకు ఇండియా కూటమి

అభ్యర్థులను గెలిపించండి - సిపిఐ

విశాలాంధ్ర - రాజోలు : దేశ సమగ్రతకు, రాజ్యాంగ రక్షణకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి అని సిపిఐ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ రోజు రాజోలు నియోజకవర్గం వ్యాప్తంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు పర్యటించారు. అనంతరం అంతర్వేదిలో జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు పార్టీ శ్రేణులకు దిశ, నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కూటమిని, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక జగన్‌ను ఓడించండి దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రజలకు, నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించడమే కాకుండా మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను, ఉద్యోగులను, ప్రజలను మోస

గించి, ప్రజా ఉద్యమాలను నిరంకుశంగా అణిచి వేస్తూ, ఎస్సీ, ఎస్టీ పథకాలను రద్దు చేసి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి, రాష్ట్రంలో ఒక్క నూతన పరిశ్రమను స్థాపించకుండా, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆపకుండా, రోడ్లు వేయకుండా, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పించకుండా నిర్లక్ష్యం చేసిన జగన్‌ను ఈ ఎన్నికలలో ఓడించి అమలాపురం పార్లమెంట్, జిల్లాలోని అన్ని అసెంబ్లీ సీట్లలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ పార్టీ నేతలు ప్రజలకు పిలుపునిచ్చారు. జగన్ తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.

రాజోలు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇండియా కూటమిలోని పార్టీలను, బహిరంగంగా మద్దతు ప్రకటించిన దళిత సంఘాల నాయకులను కలుపుకుపోవడంలో విఫలమయ్యా రని, అయినప్పటికీ పొత్తు ధర్మాన్ని పాటించి సీపీఐ పార్టీ ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్, సీపీఐ సీనియర్ నాయకులు చెల్లుబోయిన కేశవశెట్టి, జంపన ప్రసాదరావు, సీపీఐ సఖినేటిపల్లి మండల కార్యదర్శి గెద్దం ప్రభాకరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ తాతారావు, దేవ సురేష్ బాబు, నల్లి బుజ్జిబాబు, మేడిచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-ఏలూరు: పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రచురించే రాజకీయ ప్రకటనలకు యంసియంసి అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం యంసియంసి కమిటీ ముందస్తు అనుమతి లేకుండా పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రింట్ మీడియాలో ఎలాంటి రాజకీయ ప్రకటనలను ప్రచురించకూడదన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతంలో పలు సందర్భాల్లో ప్రింట్ మీడియాలో అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచురితమయ్యాయన్నారు. వీటివల్ల ప్రభావితమయ్యే అభ్యర్థులు, పార్టీలకు అటువంటి

సందర్భాలలో వివరణ/ఖండన అందించే సమయం కూడా ఉండనందున ఎన్నికల చివరి దశలో ఇటువంటి ప్రకటనలు మొత్తం ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ గుర్తించిందన్నారు. అటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా, ఎన్నికల సందర్భంగా ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ఎలక్షన్ కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను, దానికి వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను ఉపయోగించుకుని తగు చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వార్తాపత్రికలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాజకీయ ప్రకటనల విషయంలో ఎలక్షన్ కమిషన్ కు సహకరించాలని కోరారు.

ఈనెల 4, 5 తేదీల్లో పివో, ఏపివోలకు శిక్షణ

దెందులూరు ఆర్వో బి. లావణ్యవేణి

విశాలాంధ్ర - పెదపాడు : దెందులూరు నియోజక వర్గానికి నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మే, 4,5 తేదీల్లో వట్లూరు మహిళా కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు దెందులూరు ఆర్వో, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి వట్లూరు సర్. సిఆర్ఆర్ మహిళా కళాశాల పిజి బ్లాక్ లో ఈనెల 4,5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కావున దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది, పివో, ఏపివోలు, సహాయ పోలింగ్ సిబ్బంది, పోలీస్ డిపార్ట్‌మెంట్, అత్యవసర సర్వీసు సిబ్బంది, సదరు అవకాశాన్ని

వినియోగించుకొని పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించు కోవాలన్నారు. శుక్రవారం వట్లూరు సర్.సిఆర్ ఆర్ మహిళా కళాశాలలో భద్రపరిచిన వివిప్యాట్‌ల నందు బెల్ కంపెనీ ఇంజనీర్ల సహాయంతో నెం. 64 దెందులూరు నియోజకవర్గం, నెం.10 ఏలూరు పార్లమెంటుకు పోటీ చేయు అభ్యర్ధుల యొక్క గుర్తుల లోడింగ్ కార్యక్రమం ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థుల సమక్షంలో చేయడమైనదని రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణి తెలిపారు.

దొరబాబు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణ పరిధి 20వ వార్డులో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు శుక్రవారం ఉదయం వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు దొరబాబు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొరబాబు స్థానికుడునైనా తనకు అవకాశం కల్పించాలని ఫ్యాను గుర్తుపై ఓటును వేసి

గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆర్టీవో ఆఫీస్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ముందుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి ఏఐవైఎఫ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మించి మోసం చేశారని అన్నారు. ముఖ్యంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే 2 లక్షల 34000 ఉద్యోగాలు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా విడుదల చేస్తానని యువతను నమ్మించి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారని పేర్కొన్నారు. 13న జరగబోయే ఎన్నికల పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించు కోవాలని ఇండియా కూటమిని బలపరిచి అభ్యర్థులను గెలిపించి మతోన్మాద శక్తులను ఓడించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గోనెల నాగభూషణం, ఎం వీరబాబు, సిహెచ్ అశోక్ ,కె నాగేష్, సిహెచ్ విజయ్, ఈ మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పరిపాలన కోసం ఎదురుచూపు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని వద్లూరులో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచార జన చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిడదవోలు ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైకాపా నుండి ప్రత్యామ్నాయ పార్టీల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో తప్పనిసరిగా ఉమ్మడి ప్రభుత్వం నెలకొంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావులు ఇరు పార్టీల మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిర్రి బాలరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పేర్కొన్నారు. శుక్రవారం పోలవరంలో జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి. బాలరాజును గెలిపించాలని ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్ సైకిల్ గుర్తు, జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు పై తమ అమూల్యమైన అతి విలువైన ఓటును వేసి అఖండ

మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడే ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావాలంటే పోలవరంలో జనసేన జెండా తప్పనిసరిగా ఎగరాలని తెలుగుదేశం, జనసేన బిజెపి ఉమ్మడి కూటమిల అభ్యర్థులను నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్ర రాష్ట్రమంతా సశ్యామలంగా ఉంటుందని ప్రజలకు, వ్యవసాయానికి నీటి సమస్య ఉండదని నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలాన్ని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర నరేంద్ర మోడీల సమక్షంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తాను సామాన్య రైతు కుటుంబంలో పుట్టి న తనకు ప్రతి పేదవాని కష్టం తెలుసని చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ముందుగా పోలవరంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కడెమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోలవరం గ్రామంలో పుర వీధులలో భారీగార్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో అశోక్‌నగర్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ఆమె తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఉమ్మడి కూటమిల అభ్యర్థులను గెలిపించాలని, తెలుగుదేశ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అశోక్‌నగర్‌లో ఉన్న ప్రజలకు ఆమె తెలిపారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పుట్ట మహేష్ యాదవ్ పోటీ చేస్తున్నారని, పోలవరం నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున గాజు గ్లాస్ గుర్తుపై చిర్రి బాలరాజు పోటీ చేస్తున్నారని తమ యొక్క ఓటు ముద్రను సైకిల్ గుర్తుకు గాజు గ్లాస్ గుర్తుకు వేసి వారిని గెలిపించాలని ఆంధ్ర రాష్ట్రంలో ఉమ్మడి కూటమిల అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలన్నారు.

కొయ్యలగూడెంలో హోం ఓటింగు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో పలు గ్రామాలలో రెవెన్యూ అధికారులు వృద్ధాప్య వయసులో ఉండి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుల ఇంటి వద్దనే ఓటు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. మండలంలో మొత్తం 21 మంది ఉండగా శుక్రవారం 17 మంది మాత్రమే వారి యొక్క ఓటును వినియోగించుకున్నారని రెవిన్యూ అధికారులు తెలిపారు.

పిఓ, ఏపీఓ లకు రెండో రోజు శిక్షణ

పర్యవేక్షించిన ఆర్వో వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్నికల విధులకు నియమితులైన పిఓ, ఏపిఓ లకు రెండో రోజైన శుక్రవారం కూడా శిక్షణా కార్యక్రమం కొనసాగింది. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే పర్యవేక్షణలో స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాలలో మాస్టర్ ట్రైనర్లు వీరికి శిక్షణనిచ్చారు. సుమారు 250 మంది హాజరైన ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రధానంగా ఈవీఎం, వివి ప్యాట్ల నిర్వహణ, వాటి పనితీరు, ఎన్నికల విధుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగడంలో పిఓ, ఏపిఓలు కూడా క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ప్రతి ఉద్యోగి సమన్వయంతో పనిచేసినప్పుడే సమర్థవంతమైన సేవలు అందించగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి:

వరుపుల సత్యప్రభ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ అన్నారు. ఈ మేరకు మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి సత్యప్రభను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే కాకినాడ పార్లమెంటరీలో పోటీ చేయుచున్న కూటమి అభ్యర్థి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్‌ను గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమం పేరిట జగన్మోహన్ రెడ్డి దోచుకు తిన్నారని అన్నారు. మద్యపానం నిషేధం పేరుతో సారాకు రంగులు వేసి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు ఇంటికి పంపుదామా అని వేచి చూస్తున్నారని ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో కూటమికి ఓటు వేసి ఇంటికి పంపేందుకు సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కాజులూరు : రామచంద్రపురం నియోజకవర్గంలో ఎన్నికల విధులలో ఉన్న ఓటర్లు ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగంతో పాటు ఓటు హక్కును వినియోగించుకోవాలని రామచంద్రపురం ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ సుధాసాగర్ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు విధులలో ఉన్న ఓటర్లు వారి ఓటును వినియోగించుకునేందుకు నెంబర్ 42 వివిఎస్ఎం డిగ్రీ కాలేజ్ రామచంద్రపురం నందు ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీస్ కేంద్రం ఏర్పాటు చేసామన్నారు. నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వహిస్తూ రామచంద్రాపురం నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్నవారిని వివిఎస్ఎం డిగ్రీ కాలేజ్ రామచంద్రపురం నందు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రం నందు ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో విధులు నిర్వహించు ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవారు కూడా వివిఎస్ఎం డిగ్రీ కాలేజీ రామచంద్రపురం నందు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్స్ వినియోగించుకోవాలన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో విధులు నిర్వహించు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇతర నియోజకవర్గాల్లో అనగా 43 ముమ్మిడివరం 44 అమలాపురం 45 రాజోలు 46 గన్నవరం 47 కొత్తపేట 48 మండపేట నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన వారు కూడా ఈనెల 5 నుండి 7వ తేదీ వరకు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, వికలాంగు లకు హెూం ఓటింగ్ ఏడో తేదీ నుండి 9వ తేదీ వరకు వాటర్‌కు సంబంధించిన ఇంటిలో జరుగును తెలిపారు. పైన తెలిపిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్నికలు నిర్వహించుటకు షెడ్యూల్ కలదాని కావున ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు మరియు ఓటర్లు ఓటుకు వినియోగించుకోవాల్సిందిగా ఆయన ప్రకటన ద్వారా తెలియజేశారు.

కొత్తపేటలో మారిన సమీకరణలతో బలపడుతున్న జగ్గిరెడ్డి

విశాలాంధ్ర - రావులపాలెం : వచ్చేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీపడుతున్న ప్రధాన పార్టీల అభ్యర్థులలో కూటమి అభ్యర్థి బండారు సత్యానంద రావుకు విజయ అవకాశాలు మెరుగ్గా కనిపించడంతో వైసిపి అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే పరిస్థితిపై ప్రజల్లో అనేక అనుమానాలు హల్చల్ చేయడంతో వైసిపి కాస్త డీలా పడింది. అనంతరం జరిగిన సమీకరణలలో జగ్గిరెడ్డికి అనుకూల పవనాలు వీస్తుండడంతో వైసిపి కాస్త ఊపా అందుకుంది. దీనికి తోడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గం మీదుగా జరిపిన బస్సు యాత్ర ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని పెంచడంతో జగ్గిరెడ్డికి ముందు కనిపించిన పరిస్థితుల నుండి కాస్త సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. తదనంతరం చిర్ల జగ్గిరెడ్డి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసే కార్యక్రమంకు ప్రజలు భారీగా స్వచ్ఛందంగా తరలిరావడంతో అప్పటివరకు వైసీపీలో నెలకొన్న ఊహగానాలు తెరపడింది. ఒక్కసారిగా వైసిపి పుంజుకుంది. కూటమి అభ్యర్థి బండారు కాస్త వెనుకబడిన మార్పులు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బండారును ప్రకటించడంతో నాటి నుండి నియోజక వర్గంలో డీలాపడిన వైసిపి నామినేషన్ తర్వాత ఒక్కసారిగా పుంజుకుంది. ఎన్నికల వ్యూహరచనల దీటైన సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి తనదైన శైలిలో వ్యూహరచనలు చేస్తూ తన విజయానికి పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలో వైసీపీ విజయానికి ఎస్సీ, బీసీ వర్గాలు ఎప్పటిలా అండగా ఉండేలా ఆ వర్గ నాయకులు కలిసి రావడంతో జగ్గిరెడ్డికి మరింత సాలుకూన పరిస్థితులు కనిపిస్తున్నాయి. నియోజవర్గ నాలుగు మండలాల్లో జగ్గిరెడ్డికి వైసిపి పార్టీతో పాటు వ్యక్తిగత ఇమేజ్ ప్రజల్లో ఉండటంతో వివిధ వర్గాల నుండి ఆయనకు మరింత మద్దతు పెరుగుతూ వస్తోంది. దీనికి తోడు జగ్గిరెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు గ్రూపులుగా ఏర్పడి నియోజకవర్గం నలుమూలల గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. వైసిపి అభ్యర్థి జగ్గిరెడ్డి విజయం తథ్యమని ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి.

వైకాపా అరాచకానికి స్వస్తి పలకాలి

ఎంపీ అభ్యర్థి హరీష్ మాధుర్

విశాలాంధ్ర - కాజులూరు : రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోని కాజులూరు మండల కేంద్రములోని కుయ్యేరు, చింతల లంక, కోలంక గ్రామాలలో అమలాపురం ఎంపీ ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీ అభ్యర్థి హరీష్ మాట్లాడుతూ రేపు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అరాచక పాలనకు స్వస్తి పలకాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలన్నారు. గ్రామాల్లో తాగేందుకు నీళ్లు కూడా అందించలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.అనంతరం వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీ యొక్క ఓటు అనే ఆయుధంతో సైకో జగన్‌నుగద్దె దింపాలన్నారు. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే మన కిడ్నీలను కూడా అమ్మేసే పరిస్థితి దాపురిస్తుందని సుభాష్ మండిపడ్డారు. రేపు జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం తథ్యమని సుభాష్ జోష్యం చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు కోలంక గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సుభాష్ పూలమాలలు వేసి ప్రచారం ప్రారంభించారు. అనంతరం జనసేన మండల పార్టీ నాయకులు బోండా వెంకన్న నివాసంలో రామచంద్రపురం 20వ వార్డు కౌన్సిలర్ కొండేపూడి సురేష్ వైకాపాను వదిలి, టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వాటి కౌన్సిలర్ కొండేపూడికి సుభాష్ కండువా కప్పి పార్టీలకు స్వాగతం పలికారు. అనంతరం కోలక గ్రామంలో పలువురు మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం కోలంక ఎస్సీ, బీసీ, పేటలలో సుభాష్, హరీషులు డోర్ టు డోర్ తిరిగి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రేవు శ్రీను, గుబ్బల ఏసురాజు, గుత్తుల బుల్లి రాజు, రాయుడు భాస్కరరావు, మేడిశెట్టి శేషారావు, దేగల సతీష్, గుబ్బల నాగరాజు, రొక్కల సత్తిబాబు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సిబ్బంది పూర్తి స్థాయిలో నిర్వహించాల్సిందే

పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జేవిఎస్ రామారావు

విశాలాంధ్ర - పెద్దాపురం : ఎన్నికల సమయంలో విధులు నిర్వర్తించే సిబ్బంది పూర్తి స్థాయిలో పని చేయాల్సిందేనని పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జేవిఎస్ రామారావు ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన పోలింగ్ అధికారులు, ఇతర అధికారులకు శుక్రవారం పోలింగ్ సరళి, ఈవీఎంల పనితీరుపై రెండు విడతలుగా శిక్షణా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జేవిఎస్ రామారావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలకు లోబడి సిబ్బంది విదులు నిర్వర్తించాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిబ్బందిఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని, కమిషన్ నిబంధనలపై మరింత పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆర్డీఓ ఆదేశించారు. ఓటు వేసే విధానంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈవీఎంలు ట్యాపరింగ్ గురవుతున్నాయన్న అపోహలు ప్రజల్లో తొలగిపోవాలంటే వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. వీవీ ప్యాడ్, ఓటరు వెరిఫికేషన్ పేపరు, అడిట్ లర్ప్ పూర్తి సమాచారాన్ని తెలియజేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. సిబ్బంది ఎన్నికలనిర్వహణపై పూర్తి స్థాయి శిక్షణ పొందాలని, సందేహాలుంటే నివృత్తిని చేసుకునేందుకు శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. అనంతరం ఈబిఎంల పనితీరు, పోలింగ్ ప్రక్రియ ఏర్పాటు, పోలింగ్ అధికారుల విధులు, ఓటింగ్ కంపార్టుమెంటు, బ్యాలెట్ బాక్సులు ఆపరేటింగ్, తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పెద్దాపురం, సామర్లకోట తహసీల్దార్లు శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస్, డిప్యూటీ తసీల్దార్ పద్మజ, భానుకుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రాబోయే తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో

ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రద్దు చేస్తాం: కొండబాబు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజల ఆస్తులు దోచుకోవడానికి వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రేపు రాబోయే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో రద్దు చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కొండబాబు బార్ అసోసియేషన్ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసి ఓటును అభ్యర్థించారు. బార్ అసోసియేషన్ సభ్యులు ప్రజల ఆస్తులకు విఘతం కలిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రద్దుకు సహకరించవలసిందిగా కొండబాబు కోరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించవలసింది పోయి ప్రజల ఆస్తులను దోచుకోవడానికి వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకు వచ్చిందని, రేపు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ల్యాండ్ టైటల్ యాక్ట్‌ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు కొటికలపూడి శ్రీనివాస్, జవహర్ అలీ, కాకర వెంకటేశ్వరరావు, బొగ్గవరపు గోకుల కృష్ణ, దండుప్రోలు నాగబాబు, చెక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం హామీపై ఆటో కార్మికుల ఆగ్రహం



విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : టీడీపీ చంద్రబాబు నాయుడు నోటికొచ్చినట్టు వాగ్దానాలిచ్చి మహిళా ఓట్లను కొల్లగొట్టేందుకు యత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజమండ్రిలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు వద్దు.. జగనన్న ముద్దు అంటూ నినదించారు. శుక్రవారం మాజీ కార్పోరేటర్, వైసీపీ సీనియర్ నేత అజ్జరపు వాసు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నగరంలో తమ ఆటోలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక క్వారీ సెంటర్ నుంచి నగరంలోని గోకవరం బస్టాండు సెంటర్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. సుమారు 500 ఆటోలలో ఆటో డ్రైవర్లు, ఆటో యజమానులు, వివిధ ఆటో సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆటో కార్మికులకు మద్దతు పలికారు. క్వారీ సెంటర్ వద్ద ఆటో కార్మికుల నిరసన ర్యాలీకి ఎంపీ భరత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ జగనన్న పాలనలో ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, వాహన మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ సహాయం ఇచ్చి ఒక అన్నలా జగనన్న ఆదుకుంటున్నారని అన్నారు. అటువంటిది టీడీపీ మేనిఫెస్టోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని హామీ ఇవ్వడం ఆటో కార్మికుల పొట్టకొట్టడానికే అన్నారు. తమ జీవనోపాధిని అడ్డుకుంటున్న టీడీపీ చంద్రబాబు గెలవకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది ఆటో కార్మికులు అడ్డుకుంటామని హెచ్చరించారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ఇటువంటి పథకం పెట్టి అమలు చేయడం వల్ల చాలామంది ఆటో కార్మికులు తమ అప్పులు తీర్చుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం అన్నారు. ఇప్పుడు అదే పథకాన్ని ఏపీలో తమ పార్టీ అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. ఏపీలో టీడీపీ చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులు గెలిపించాలి

విశాలాంధ్ర - నిడమర్రు : ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని నిడమర్రు మండలం గుణపర్రు వద్దుగూడెం గ్రామాలలో ఇండియా కూటమి బలపరిచిన ఉంగుటూరు నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పాతపాటి హరికుమార్ రాజు, ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కావూరి లావణ్యను గెలిపించాలని సిపిఎం బృందం ఇంటింటికి ప్రచార కరపత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 9 ఏళ్ళ కాలములో ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేస్తానని ఇచ్చిన హామీ అమలు జరగకుండా బిజెపిని మద్దతు ఇస్తున్న కూటమిగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీలను ఓడించాలని ఈ మూడు పార్టీలు విధానం మూలంగానే రాష్ట్రం అప్పులపాలు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలగలేటి మోహన్ రామవరపు శీను వెంకటేశ్వరరావు బృందం పాల్గొన్నారు.

మీ ఓటు మీ ఆయుధం అంటూ ప్రచారం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందినటువంటి ప్రముఖ ఇంద్రజాలికుడు శ్యామ్ జాదూగర్ మనవడు నాలుగు సంవత్సరాల బాల ఇంద్రజాలికుడు బళ్ళ రుషిత్ తనకు వచ్చి రాని మాటలతో మీ ఓటు మీ ఆయుధం, అందరూ ఓటు వేయండి అంటూ ఓటు పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ర్యాలి గ్రామంలో అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులతో కలిపి అవగాహన ర్యాలిని నిర్వహించాడు. స్థానిక మ్యాజిక్‌హౌస్ వద్ద అనూస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మోహిత్ కృష్ణ జెండాను ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. గతంలో కరోనా, ప్రపంచ శాంతి కొరకు చిన్నవయసులోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన రుషిత్ ఓటు హక్కుపై చేసిన అవగాహన కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులతో పాటు మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్ జాదూగర్, అన్నపూర్ణ, తేజశ్రీ, మోహితులు పాల్గొన్నారు.

డా వినయ్ సుంకర ఫౌండేషన్‌చే మగ్గం వర్క్ శిక్షణ

విశాలాంధ్ర - జగ్గంపేట/కిర్లంపూడి : మండలంలోని సోమవరంలో డా.వినయ్ సుంకర ఫౌండేషన్‌చే శుక్రవారం ఉచిత మగ్గంవర్క్ శిక్షణ మగ్గంవర్క్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పొందడానికి 50 మంది మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, వీరాస్వామి ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ గతంలో యర్రవరంలో శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ఉపాధి కోసం తమ ఫౌండేషన్ ఎప్పుడు ముందింటుందన్నారు. కర్రి ఐశ్వర్య శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుమారి, మీనా, సౌమ్య, నాగమణి హాజరయ్యారు.

జగన్ నాయకత్వానికి తిరుగు లేదు

విశాలాంధ్ర - మామిడికుదురు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తిరుగులేదని రాజోలు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పేర్కొన్నారు. మగటపల్లికి చెందిన టీడీపీ నేతలు విప్పర్తి సత్యమూర్తి, గెడ్డం బాపూజీ, మోకా సందీప్, ములపర్తి నాగేంద్ర, బీఎస్పీ నేత యాలంగి బాడ్డి, ఈదరాడ గ్రామానికి చెందిన జనసేన నేత పెదపూడి త్రిమూర్తులు, టీడీపీ నేత గిడ్డిం చిన్న తదితరులు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి సూర్యారావు, ఇజ్రాయిల్ పార్టీ కండువాలు కప్పి వారిని సాధరంగా వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. పార్టీ సీనియర్ నేత భూపతిరాజు సత్తిబాబురాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూరిశెట్టి బాబి, మండల శాఖ అధ్యక్షులు బొలిశెట్టి భగవాన్, ఉప సర్పంచ్ మట్టా గంగయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు బందారు పండు, యెరుబండి సూరిబాబు, చేట్ల సత్యనారాయణ, యెరుబండి సత్యనారాయణమూర్తి, వడ్డే ఆదిబాబు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో శనివారం జరగబోయే తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం యాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డా చప్పిడి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎన్నికల సమయం దగ్గర పడడంతో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరు సైనికులలా పనిచేసి కూటమి విజయానికి కృషి చేయాలని కోరారు. వృద్ధులను మండుటెండల్లో తన రాజకీయ లబ్ధికోసం ఇబ్బందులకు గురిచేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు.

మల్లేపల్లిలో వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేట నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిరోజు అధికార వైసీపీకి షాకులు తగులుతూనే ఉన్నాయి. శుక్రవారం గండేపల్లి మండలం మల్లేపల్లి ఉప సర్పంచ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ్మ శ్రీను, 10 వార్డు సభ్యులు వైసీపీకి రాజీనామా చేసి 150 మందితో జగ్గంపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పార్టీ కండువాలతో సాదర స్వాగతం పలికిన జ్యోతుల నెహ్రూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఆత్మీయుడు, నా పుత్ర సమానుడు దొమ్మ శ్రీను టిడిపిలో జాయిన్ అవ్వడం చాలా ఆనందంగా ఉందని నన్ను అభిమానించే వారందరూ టిడిపిలో జాయిన్ అవ్వడం మీ అందరితో కలిసి మల్లేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పాత కొత్త కలయికలో రేపు రాబోయే ఎన్నికల్లో నన్ను సైకిల్ గుర్తు పైన, కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్‌కు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్‌విఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, అడబాల భాస్కరరావు, య ర్రంశెట్టి బాబ్జి, కుంచే రామకృష్ణ, దిడ్డి శ్రీను, పోసిన బాబురావు, జనసేన నరసింహనాయుడు, బిజెపి నాయకులు కోలాట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ మాటలు కాపు జాతికి తలవంపులు

కాపు యువ నాయకుడు త్సవతపల్లి నాగ భూషణం విమర్శ

విశాలాంధ్ర - అమలాపురం : కాపు నాయకుడు ముద్రగడ పద్మ నాభం కాపు జాతిలో చెడబుట్టావని చెయ్యేరు కాపు సంఘం నాయకుడు త్సవటపల్లి నాగ భూషణం తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కన్న కూతురిని ప్రాపర్టీతో పోల్చటం మీ దిగజారుడు విధాలాలని తెలియజేస్తోందన్నారు. వైసీపీ అధినేత జగన్ మాదిరి మీ మాటలు మహిళల పట్ల మీ వైఖరి స్పష్టం అవుతుందన్నారు. మీరు విజ్ఞత మరిచి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని నాగ భూషణం ఆరోపించారు. జనసేన అది నాయకుడు పవన్ కళ్యాణ్ కాపు జాతి ఉనికి కోసం పోరాడుతుంటే ఆయనకి మద్దతు నేయాల్సిన మీరు వైకాపాతో చేతులు కలిపి నోటికొచ్చినట్లుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మీ మాటలు కాపు జాతికి తలవంపులుగా ఉన్నాయని నాగభూషణం విమర్శించారు. మీ వైఖరి మారకుంటే యావత్ కాపు జాతి మీపై తగిన విధంగా స్పందిస్తుందని ఆయన హెచ్చరించారు.